# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 04 జులై , 2026 | పేజీలు : 5


## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ



**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్ కృతిక శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.రికార్డులను పరిశీలించారు. అభా హాజరులో అందరూ తమ హాజరును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆమె వైద్యులను సిబ్బందిని కోరారు.అనంతరం వార్డులలో ఓపి విభాగంలో తిరిగి రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవనం శిథిలదశకు చేరుకుందని వర్షం వస్తే రోగులు, వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని పెచ్చులు ఊడి మీద పడుతున్నాయని జారిపడి ప్రమాదాలకు గురవుతున్నారని, నూతన భవనం ను ఏర్పాటు చేయాలని స్థానికులు ఆమెను కోరారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంట వైద్యులు అలివేలు, శ్వేత ప్రియాంక, స్వాతి బాయి, నవీన్ సింగ్, మాధవాచారి, సపోర్టింగ్ ఇంజనీర్ శోభన, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలేరును రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ప్రజాపక్షం/ఆలేరు** : తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆలేరు నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపి, రాష్ట్రానికి రోల్ మోడల్గా తీర్చిదిద్దాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అన్నారు. శుక్రవారం ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కపాస్ కాంతి పథకం కింద రైతులకు ఉచిత సబ్సిడీపై పత్తి విత్తనాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పత్తి సాగులో రైతులు అధిక సాంద్రత నాట్లుతో పాటు సమగ్ర పంట యాజమాన్య (ఐసిఎం) విధానాలను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. అలాగే ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, లా నినా ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు కంది, పెసర, మినుము వంటి ఆరుతడి పంటలతో పాటు అంతర పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, నాణ్యమైన విత్తనాలు, సబ్సిడీ పథకాలు, శాస్త్రీయ సాగు విధానాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణా రెడ్డి, పీడీ ఆత్మ దేవి సింగ్, ఏవో శ్రీనివాస్ గౌడ్, పి సంస్థ డైరెక్టర్ వస్పరి స్వామి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్ లు, మండల అధ్యక్షులు గండమల అశోక్, పట్టణ అధ్యక్షులు సాగర్ రెడ్డి, ఏం ఏ ఎజాజ్, వట్టిపల్లి శ్రీనివాస్, లక్ష్మ ణ్, తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మి డిజిటల్ ఫ్లెక్సీ షాప్ ప్రారంభం**



యువత ఉపాధి అవకాశాలను పెంపొందించుకొని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు మున్సిపల్ కేంద్రంలో యజమాని మద్దూరి శ్రీకాంత్ ఏర్పాటు చేసిన నూతన లక్ష్మి ఫ్లెక్సీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి రంగంలో అడుగుపెట్టి మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రభుత్వం యువత కోసం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలు, రుణ సదుపాయాలు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యాపార రంగంలో నాణ్యత, వినూత్నత వినియోగదారుల విశ్వాసమే విజయానికి పునాదులని పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభించిన లక్ష్మి డిజిటల్ ఫ్లెక్సీ కార్యాలయం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ యజమాని మద్దూరి శ్రీకాంత్కు శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దు

## ఓటరు సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలి

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణ పరిధిలోని 17వ వార్డులో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టారు. శుక్రవారం నూకల వేణుగోపాల్ రెడ్డి నేతృత్వంలో వార్డు పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏలు, ప్రభుత్వ బిఎల్ఓలతో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ సమావేశాన్ని ఏర్పాటు చేసి సమీక్షించారు. ఓటరు జాబితా పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా కూలంకషంగా చర్చించారు. వార్డులో నివసిస్తున్న ప్రతి అర్హుడికీ ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ప్రతి బూత్ లెవల్ ఏజెంట్ తమ పరిధిలోని ఓటర్లతో నిరంతరం నిరంతర సంబంధాలు కలిగి ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో బాధ్యతగా పనిచేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ ఓటరు సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కొత్త ఓటర్ల నమోదు సమయంలో ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బిఎల్ఓలు రఫీ, తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఏలు, వార్డు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ బడులు

## ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

## చర్లపల్లి ఎంపిపిఎస్ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థుల అక్షరాభ్యాస కార్యక్రమం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : ప్రీప్రైమరీ విద్య చిన్నారుల జీవితానికి బలమైన పునాదని చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ,నైతిక విలువలు నేర్పితే వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారు అని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు.పట్టణంలోని చర్లపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రీప్రైమరీ విద్యార్థుల అక్షరాభ్యాస కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది.హెచ్ఎం డి.వి.ఎస్. ఫణికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రభుత్వ బడులు నేడు నాణ్యమైన విద్యతో ప్రైవేట్‌కు ధీటుగా ఉన్నాయి.మౌలిక వసతులు, డిజిటల్ విద్య, ఉచిత పుస్తకాలు,యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం అని తెలిపారు.తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి తేకుండా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని, ఉపాధ్యాయులు ప్రేమ, ఓర్పుతో బోధిస్తే విద్యార్థులు శిఖరాలు అధిరోహిస్తారని సూచించారు.పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు, పీఆర్టీయూ నాయకత్వాన్ని అభినందించారు.ఈ చిన్నారులు భవిష్యత్తులో సమాజానికి ఆదర్శ పౌరులుగా ఎదగాలి అని ఆకాంక్షించారు. పిఆర్‌టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల బలోపేతంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, విలువలతో కూడిన విద్య అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అరుంధతి,పిఆర్‌టి యూ జిల్లా అధ్యక్షుడు నారాయణ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జానా రెడ్డి,కార్పొరేటర్ దొడ్డి రమేష్,గాదె వెంకట్ రెడ్డి,కిరణ్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, వెంకటయ్య విద్యార్థులు పాల్గొన్నారు.




వివరాలు మెయిన్‌లో


## రహీంఖాన్ పేట స్టేజి వద్ద అన్ని డిపోల బస్సులు ఆపాలి

సిపిఐ మండలం సమితి ఆధ్వర్యంలో ధర్నా

## ఎస్ఎస్‌సి ఫలితాలలో స్టేట్ 2 మార్క్ సాధించిన మరో జయ స్కూల్ విద్యార్థిని




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఎస్ఎస్‌సి 2026 పరీక్ష ఫలితాలలో జయ స్కూల్ మరో విద్యార్థిని దేవి ప్రియ రివాల్యుయేషన్ నందు స్టేట్ సెకండ్ మార్క్ 596 మార్కులు సాధించిందని పాఠశాల కరస్పాం డెంట్ జయవేణుగోపాల్ తెలిపారు. దేవిప్రియ గతంలో 594 మార్కులు పొందగా రివాల్యుయేషన్ నందు 2 మార్కులు కలవగా మొత్తం 596 మార్కులు సాధిం చడం జరిగిందని తెలిపారు. దేవిప్రియతో పాటు జయ స్కూల్ విద్యార్థిని డి. రిత్విక 596 మార్కులు సాధిం చడం జరిగిందిని గుర్తు చేశారు. జయ స్కూల్ నుండి ఇద్దరు విద్యార్థులు స్టేట్ సెకండ్ మార్క్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జయ స్కూల్ నందు పటి ష్టమైన ప్రణాళిక, ప్రోగ్రామ్ ద్వారా ఈ అద్భుత ఫలి తాలు సాధించినట్లు వివరించారు. స్టేట్ సెకండ్ మార్క్ సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు అభినందించారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి

**ప్రజాపక్షం/అనంతగిరి:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడిగా ముస్కు శ్రీనివాసరెడ్డిని నియమించారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ఆయన చూపిన నిజాయితీ, నిబ ద్ధత విధేయతకు దక్కిన గుర్తింపుగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తు న్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీ అధికారంలో లేకపోయినా ప్రజల మద్యనే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేసినటువంటి మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే కాకుండా అన్ని రంగాల్లో పనిచేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహక రించిన పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆసుపత్రిలో వసతులను మెరుగుపర్చాలి

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సి పాలిటి కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వసతులను మెరుగుపర్చాల్సి ఉందని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. శుక్రవారం రోజున సిపిఎం మండల బృందంతో కలిసి ఆరోగ్య కేంద్రంలో సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రి శిథిలావస్థకు వచ్చిందని, గోడలు పెచ్చులూడి పోయి అవసనా దశలో ఉన్నాయన్నారు. గోడలను పట్టుకుంటే విద్యుత్ఘాతం ఏర్పడు తుందన్నారు. ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్, ఫార్మసిస్ట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కత్తుల లింగస్వామి, అరూరి శ్రీను, ఐతరాజు యాదయ్య, జిట్ట స్వామి, అక్కెనపల్లి నాగయ్య, గుండాల యాదయ్య, బూరుగు గోపికృష్ణ, కొంపెల్లి భగత్, కుమార్, యాదయ్య పాల్గొన్నారు.



## మూసీ ప్రక్షాళనతో జిల్లాను సస్యశ్యామలం చేయాలి




**ప్రజాపక్షం/చిట్యాల:** మూసి నదిని ప్రక్షాళన చేసి నల్లగొండ జిల్లా సస్యశ్యామలం చేయాలని శాసనమండలి మాజీ చైర్మన్ చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాల యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూసి ప్రక్షాళన కేవలం హైదరాబాద్ నగర పరిధిలోని 23 కిలోమీటర్ల పరిధిలో మాత్రమే చేసి నగర ముఖ చిత్రాన్ని మార్చుతామని ముఖ్యమంత్రి క్యాబినేట్ సమావేశంలో చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మూసి నది పరివాహక ప్రాంతాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. నదిలోని నీరు పూర్తిగా ఫార్మా కంపెనీల కాలుష్యంతో నిండి ప్రవహిస్తుందని, దీని కారణంగా పండిన పంటలు, చేపలు విషపూరితంగా మారుతున్నాయని, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసిని బాగు చేసి గోదావరి నదితో అనుసంధానం చేయాలని తద్వారా ప్రజల జీవన పరిస్థితిని మెరుగు పర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు దిగుతామని సీతారాములు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల పార్టీ కార్యదర్శి అరూరి శ్రీను, నాయకులు శీలా రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నోటిఫై చేసిన వరి విత్తనాలనే విక్రయించాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండల పరిధిలోని విత్తన డీలర్లు ప్రభుత్వం నిర్దేశించిన నిబం ధనల ప్రకారం నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కే.జగదీశ్వర్‌రెడ్డి సూచించారు. మిర్యా లగూడ మండలంలోని విత్తన డీలర్లతో ఏర్పాటు చేసిన ఒక ముఖ్య సమావేశంలో ఆయన మాట్లా డారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అధికారికంగా నోటిఫై చేసిన బిపిటి 5204, హెచ్‌ఎంటి సోనా, జై శ్రీరామ్, కెఎన్‌ఎమ్ 1638, కేఎన్‌ఎమ్ 7715, డబ్ల్యూజీఎల్ 44, ఆర్ ఎన్ ఆర్ 15048 అనే 7 రకాల వరి విత్తనాలను మాత్రమే రైతులకు పంపిణీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేని విత్తనాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతులకు పంపిణీ చేసిన ప్రతి విత్తన వివరాలను తప్ప నిసరిగా ఆన్‌లైన్ సీడ్ ఎంట్రీ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయాలని డీలర్లను ఆదేశించారు. మండల వ్యవ సాయ అధికారి రుషేంద్రమణి, వ్యవసాయ విస్తరణ అధికారులు రమేష్, పార్వతి, నాగ య్యా, ఆఫ్రీన్, గోపి, మండలంలోని విత్తన డీలర్లు అశోక్ రెడ్డి, శ్రీని వాస్, వాసు, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంతో ఎండిపోతున్న వరినార్లు



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలంలోని కట్టకొమ్ము తండా డిస్ట్రిబ్యూషన్ పరిధిలోని కొత్తూరు (దుబ్బలు) గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఉన్న 3ఇంటూ 10 కెవిఎ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ (డిటిఆర్) అధిక లోడ్‌ను తట్టుకోలేక పనిచేయకుండా పోవడంతో వ్యవసాయ విద్యుత్ సర ఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో సాగులో ఉన్న వరి పంటలు ఎండిపోతుండగా రైతులు తీవ్ర ఆందో ళన చెందుతున్నారు. రైతులు ఈ సమస్యపై మే 17న సంబంధిత ఎఈ కు లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించి ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 63 కెవిఎ సామర్థ్యం గల డిటిఆర్‌ను ఏర్పాటు చేయాలని, గ్రామంలో వంగిపోయిన స్తంబాల స్థానంలో నూతన విద్యుత్ స్తంబాలను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో నీటిపారుదల పూర్తిగా నిలిచిపోయి వరినార్లు ఎండి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గ్రామంలో ఉన్న పాత, వంగిపోయిన విద్యుత్ స్తంబాలు ఎప్పుడైన కూలిపోయి ప్రాణ, ఆస్తి నష్టాలకు కారణమయ్యే ప్రమాదం ఉందని గ్రామ స్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైనా సంబంధిత అధికారులు స్పందించి కొత్త ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేసి, విద్యుత్ సరఫరాను పునరు ద్ధరించి మా వరి నార్లు కాపాడాలని, ప్రమాదకర విద్యుత్ స్తంబాలను వెంటనే మార్చి గ్రామ ప్రజల ప్రాణాలను రక్షించాలని రైతులు దొంతిరెడ్డి వెంకట రెడ్డి, దొంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, నాగిరెడ్డి, పోరెడ్డి శ్వేత, లక్ష్మ మ్మ లు కోరుతున్నారు.

## కనీస వేతన చట్టం అమలు చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** కనీస వేతన చట్టం ప్రకారం కార్మికుడికి నెలకు రూ.26వేల చొప్పున వేతనం ఇవ్వాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా పార్క్‌లో కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు పిఆర్‌సి ప్రకారం వేత నాలు పెంచాలని డిమాండ్ చేశారు. చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పిఎఫ్ డబ్బులను జమ చేయాలని డిమాండ్ చేశారు. జూలై 12న హనుమకొండ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సుకు మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు వల్లపు దాసు సాయికుమార్, నాయకులు చాగంటి వెంకట రమణ, శివ, కార్మికులు వల్దాసు శ్రీను, ఎల్లమ్మ, మమత, రేణుక పాల్గొన్నారు.



## 5న మాల చలో ఇందిరా పార్క్ మహాధర్నా

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** హైదరాబ్గాద్ ఇందిరా పార్క్ వద్ద జూలై 5వ తేదీన నిర్వహించ తలపెట్టిన మాల చలో ఇందిరా పార్క్ మహాధర్నాను విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి పిలుపునిచ్చారు. గురువారం పట్ట ణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. ఈ నెల 5వ తేదీ ఉదయం 10గంటలకు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద మంచాల లింగస్వామి హంస ఆధ్వర్యంలో ఈ నిర సన కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. తమ హక్కుల సాధన కోసం రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి మాల సోదర సోదరీ మణులు, సంఘాల ప్రతినిధులు, మేధావులు కదిలిరావాలని కోరారు. ఈ సమావేశంలో మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య, షెడ్యూల్డ్ కులాల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, నల్గొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు చిలుకూరి అభినవ్ పాల్గొన్నారు.

## రవీత హాస్పిటల్స్ ప్రారంభోత్సవం



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు పట్టణంలో శుక్రవారం నూత నంగా ఏర్పాటు చేసిన రవీత హాస్పిటల్స్‌ను ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగిళ్ల నర్సింహ్మా చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి ఎనివా సులు , మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ , కౌన్సిలర్లు కోడి సుష్మావెంకన్న, బుషిపాక వాసు, రమేష్ , సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఐతరాజు మల్లేశం , బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ ,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం , కోడి గిరిబాబు టిడిపి నాయకులు అబ్బనబోయిన అంజయ్య ఆస్పిటల్ ప్రాంబోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అతిథులను శాలువాలతో సత్కరించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. హాస్పటల్ లో డాక్టర్ రవితేజ ఎండి,జనరల్ మెడిషన్ , డాక్టర్ హేమలత ఎంఎస్ కంటి వైద్య నిపుణులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభలో పదవులు పొందిన సూర్యాపేట పట్టణానికి చెందిన నాయకులను, ఆర్యవైశ్య వైద్యులను ఆర్యవైశ్య సంఘం నాయకులు కుక్కడపు శ్రీనివాసరావు, కలకోట లక్ష్మ య్య ఆధ్వ ర్యంలో శుక్రవారం పట్టణంలోని గీత మందిరంలో జరిగిన కార్యక్ర మంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో పదువులు పొందిన నాయకులను, డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులను సన్మా నించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభలో పదువులు పొందిన నాయకులు బండారు రాజా, బొమ్మిడి లక్ష్మి నారాయణ, చల్లా లక్ష్మి కాంత్, మంచాల రంగయ్య, తాటికొండ సీతయ్య, మహిళా నాయకురాలు కలకోట అనిత, తోట కమల, పోతుగంటి సునీత, దేవరశెట్టి ఉమారాణి, వైద్యులు దేవర శెట్టి దినేష్, బండారు సుమలకు శాలువాలు కప్పి సత్కరించి అభి నందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండా శ్రీధర్, వంగ వీటి రమేష్, జూలకంటి నాగరాజు, శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు.



## చిట్యాల ఎంపిడిఓగా పాండు

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జె పాండు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. బాధ్యతలను స్వీకరించిన ఎంపిడిఓకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి అభినందించారు.

## ఈఎల్‌వి ఫౌండేషన్ చేయూత



**ప్రజాపక్షం/మునుగోడు** : కోతలారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం ఏర్పుల అన్నయ్య,జయమ్మల కూతురు మానస వివాహానికి ఈఎల్‌వి ఫౌండేషన్ అండగా నిలిచింది.శుక్రవారం హైదరాబాద్‌లోని భాస్కర్ నివాసంలో ఆ కుటుంబానికి రూ.30 వేల నగదు, పట్టుచీర, క్వింటా బియ్యం అందజేశారు. మునుగోడు నియోజకవర్గంలో ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం అని ఈఎల్‌వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాజుల పారిజాత సత్యనారాయణ,శ్రీను,వినయ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి విత్తనాలు పంపిణీ



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలో అన్ని రైతు వేదికలలో కాటన్ కపాస్ కాంతి పథకం క్రింద రైతులకు 100 సబ్సిడీపై పత్తి విత్తనాలు శుక్రవారం వ్యవసాయ అధికారి ఏం సహస్, ఏ ఈ ఓ లతో కలిసి రైతులకు పంపిణీ చేశారు.సందర్భంగా మాట్లాడుతూ 9 వందల కాటన్ ప్యాకెట్లు వచ్చినాయని,ప్రవర్ధ న,నూజివీడు,వేద,మూడు కంపెనీలు తొమ్మిది వేల ప్యాకెట్లు వచ్చాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచులు,ఉప సర్పంచ్లు, రైతులు,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నర్సిరెడ్డి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా డి.రాపాక గ్రామానికి చెందిన లింగాల నర్సిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా లింగాల నర్సిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉమ్మడి జిల్లా మంత్రులకు అలాగే తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు డీసీసీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యకి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# వరదను అడ్డుకునేందుకు స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ నిర్మాణం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** వర్షాకాలంలో వచ్చే వరద ప్రవాహంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వరదని సాఫీగా పారేందుకు స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చేస్తున్నట్లు ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దల చెరువు వెనుక అలుగు ప్రాంతంలో యుఐడిఎఫ్ నిధులు రూ.8.50కోట్లతో ఎస్ఆర్ఎస్ ఫంక్షన్ హాల్ నుంచి నూతన జిల్లా ఎస్‌పి కార్యాలయంకు వెళ్లే దారి వరకు గల నాలాలో స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రతి వర్షాకాలంలో పట్టణంలోని 27, 29వ వార్డుల ప్రజల ఇండ్లలోకి నీళ్లు రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వరద నీటి నుంచి వారికి ఉపశమనం కలిగించేందుకు నాలాలో స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులు మ్యాప్ ప్రకారం ప్రణాళిక బద్ధంగా పనులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తక్షణమే పిఆర్‌సి ప్రకటించాలి



**ప్రజాపక్షం/నకిరేకల్** : పిఆర్‌సి గడువు ముగిసి మూడేళ్లు దాటినా ప్రభుత్వం ప్రకటించకపోవడంపై ఉద్యోగులు,ఉపాధ్యాయుల్లో అసంతృప్తి నెలకొన్న నేపథ్యంలో తక్షణమే కొత్త పిఆర్‌సి ప్రకటించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు టి. నర్సింహ మూర్తిడిమాండ్ చేశారు.శుక్రవారం నకిరేకల్ మండలంలోని వివిధ పాఠశాలల్లో టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జూలై నాటికి పిఆర్‌సి గడువు ముగిసి మూడేళ్లు పూర్తయినా ప్రభుత్వం కొత్త పిఆర్‌సిని ప్రకటించలేదన్నారు.పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పాఠశాలల కుదింపు ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని,కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఎస్‌టిఎఫ్ జిల్లా మహిళా కన్వీనర్ జి. శ్రీలత,టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు కుర్మిళ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఈ.హరికృష్ణ,సీనియర్ నాయకులు పి.తిరుమలయ్య,బి.వేణుగోపాల్, బి.శ్రీనివాసులు, ఎ.సైదమ్మ, పి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పుట్టినరోజు సందర్భంగా ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘం నాయకులు తెలంగాణ వైద్య విధాన పరిషత్ వారి సహకారంతో కొండమల్లేపల్లి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. యువతి, యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఈకార్యక్రమానికి ఎంఎల్‌ఏ సతీమణి శ్రీమతి నేనావత్ జ్యోతిప్రసన్న, కుమారుడు, యువజన నాయకులు నేనావత్ దేవర్ న్‌లు హాజరై రక్త దాతలకు పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. ఉషారాణి, డా. ఆంజనేయులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏకుల రాజారావు, మాజీ ఎంపిటిసి జగన్, దోనియాల సర్పంచ్ ఇరిగి రామకృష్ణ, రాములునాయక్, ఏకుల సురేష్ అనిత, పంబాల పర్వతాలు, తుకారం, ఎన్ఎస్‌యూఐ నాయకులు గుండాల రాజేష్, శివ, రమేష్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లోనే వజ్రాల్లాంటి విద్యార్థులు

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోనే వజ్రా లాంటి విద్యార్థులు ఉంటారని సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి తెలిపారు. రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపురం లోని బాలుర బాలికల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హైదరాబాదుకు చెందిన రిలయబుల్ ట్రస్ట్ సమకూర్చిన రూ.3 లక్షల విలువైన 'స్టూడెంట్స్ కిట్స్', స్పోర్ట్స్ కిట్స్ లను తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పోలీస్ ఎస్ఐ జగన్ ఎంఈఓ శ్రీనివాస్ లతో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాల మరుగున పడిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించేందుకు రిలయబుల్ ట్రస్ట్ చేయూతనిచ్చినందుకు అభినందించారు. ఎంతో ప్రతిభ, బోధనా అనుభవం ఉన్న ఉపాధ్యాయులు తమ పాఠశాలలోని విద్యార్థులను సాన పెట్టి విలువైన వజ్రాల తీర్చిదిద్దాలని కోరారు. రిలయబుల్ ట్రస్ట్ అందించిన సహకారం విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని సంస్థాన్ నారాయణపురం ఎంఈఓ జి శ్రీనివాస్ తెలిపారు. సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గుజ్జ గ్రామాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రిలయబుల్ ట్రస్ట్ సమకూర్చిన స్టూడెంట్స్ కిట్స్ ను ఆయన చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. గుజ్జ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ట్రస్ట్ ప్రతినిధి సుధీర్ పాల్గొన్నారు.



# నేడు సాగర్‌కు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/నందికొండ:** రాష్ట్ర భారీ నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం నాగార్జునసాగర్ ప్రాంతంలో పర్యటించనున్నారు.ఈసందర్భంగా నెల్లికల్ ఎత్తిపోతల (లిఫ్ట్ ఇరిగేషన్) పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి,అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.అధికారిక పర్యటన షెడ్యూల్ ప్రకారం,మంత్రి మధ్యాహ్నం 3.05 గంటలకు హిల్ కాలనీలోని బీసీ గురుకుల పాఠశాల హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడి నుంచి రోడ్డు మార్గంలో నెల్లికల్‌కు వెళ్లి మధ్యాహ్నం 3.15 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనుల పురోగతిని పరిశీలించనున్నారు.నిర్మాణ పనుల నాణ్యత,పురోగతి,పెండింగ్ అంశాలపై సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించి,పనులను వేగవంతం చేయడంపై పలు సూచనలు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.సమీక్ష అనంతరం మంత్రి తిరిగి హిల్ కాలనీలోని హెలిప్యాడ్‌కు చేరుకుని,సాయంత్రం 4.10 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు బయలుదేరనున్నారు.

## ఫారం నింపి ఇస్తేనే ఓటు హక్కు



**ప్రజాపక్షం/మర్రిగూడ** : ఎన్యుమరేషన్ ఫారం నింపి తిరిగి బీఎల్ఓలకు ఇస్తేనే ఓటరు జాబితాలో పేరు ఉంటుందని,లేదంటే ఓటు హక్కు కోల్పోతారని చండూరు ఆర్‌డిఓ శ్రీదేవిహెచ్చరించారు.శుక్రవారం మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామ పోలింగ్ కేంద్రం 267లో సర్2026 ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, బీఎల్ఓ యాప్‌లో ఆన్‌లైన్ నమోదు విధానాన్ని ఆమె పరిశీలించారు.బీఎల్ఓలు ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారాన్ని ఓటర్లు నింపి తిరిగి ఇవ్వాలి. మాకు ఓటర్ ఐడీ ఉంది, గతంలో ఓటేశాం అని లైట్ తీసుకోవద్దు. ప్రతి ఒక్కరికీ ఫారం వస్తుంది. దాన్ని నింపి బీఎల్ఓకు ఇవ్వకపోతే ఓటరు జాబితాలో పేరు నమోదు కాదు అని స్పష్టం చేశారు.కార్యక్రమంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు,ఆర్ఐ పాండురంగా రెడ్డి,బీఎల్ఓ పద్మ, సర్పంచ్,ఉప సర్పంచ్ పాల్గొన్నారు.

## సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని నిరసన



**ప్రజాపక్షం/అనంతగిరి:** మండల పరిధిలోని పాలారం తండా బిఎల్‌వో భూక్య విజయ ఎన్నికల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) విధులు నిర్వహిస్తున్న సమయంలో గ్రామ సర్పంచ్ భూక్య నారాయణ విధులకు ఆటంకం కలిగిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ మండల బిఎల్‌వోలు శుక్రవారం అనంతగిరి తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం కోదాడ ఆర్డీవో సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల విధుల్లో నిమగ్నమైన బిఎల్‌వో లను బెదిరించడం, దుర్భాషలాడటం విధుల నిర్వహణకు ఆటంకం కలిగించడం వంటి చర్యలపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను వేధించే వారిపై ఎన్నికల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి అవసరమైతే నాన్ బెయిల్ కేసులు కూడా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సర్ విధులకు ఎలాంటి ఒత్తిళ్లు జోక్యాలు లేకుండా నిర్వహించేలా బిఎల్‌వోలకు భద్రత కల్పించాలని, పాలారంతండా సర్పంచ్ నారాయణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## మండల అధ్యక్షుడిగా మధుకర్ రెడ్డి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గుడిపెల్లి మధుకర్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎంఎల్‌సి మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలను కలుపుకొనిపోతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లానన్నారు. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంపి చామల కిరణ్ కుమార్



## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

**ప్రజాపక్షం/అర్వపల్లి :** కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొమ్మాల గ్రామంలో రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించిన కార్యకర్త బయ్య మధు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోమేష్, ఉప్పలయ్య, మాజీ జడ్‌పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, మాజీ ఎంపిపి సతీష్, మొరిశెట్టి ఉపేందర్, శోభన్‌బాబు, సర్పంచ్ కర్నాటి వెంకన్న, కొప్పుల సోమిరెడ్డి, బొడ్డు రామలింగయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా తూముల సురేష్ రావు



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తూముల సురేష్ రావును వరుసగా రెండవసారి నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు, ఎంఎల్‌సి బి. మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు, అభిమానులు, పార్టీశ్రేణులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో వరుసగా మరోమారు మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## వెంకట నర్సయ్య వర్ధంతి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** పిడిఎస్‌యు, పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి ఆధ్వర్యంలో కామ్రేడ్ అలుగుబెల్లి వెంకట నర్సయ్య నాలుగో వర్ధంతిని శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఈదుల వీరపాపయ్యలు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడైన అలుగుబెల్లి వెంకట నర్సయ్య రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన నాయకుడన్నారు. అనంతరం అరుణోదయ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ నాగన్న శుక్రవారం మృతి చెందడంతో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ డివిజన్ అధ్యక్షులు దండి ప్రవీణ్, విజయ్, వీరయ్య పాల్గొన్నారు.



# గుడిసెలు లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం



**ప్రజాపక్షం/హాలియా:** హాలియా మున్సిపాలిటీని గుడిసెలు లేని మునిసిపాలిటీగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, హౌసింగ్ పిడి రాజ్ కుమార్‌లు అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీలోని 11,12 వార్డుల్లో ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులై ఇల్లులేని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈరెండు వార్డుల్లో ఎక్కువ శాతం బలహీన వర్గాల ప్రజలే ఉండడంతో ఎక్కువమందికి పక్క గృహాలు లేకపోవడం పై వీరు దృష్టి సారించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా పర్యవేక్షణ చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను అర్హులందరికీ అందేలా చూడాలని లక్ష్యంతో పనిచేస్తున్న సంగతి గుర్తు చేశారు. దీనిలో భాగంగానే హాలియా మున్సిపాలిటీలో అర్హులై ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసి గుడిసెలు లేని మునిసిపాలిటీగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నఈ కార్యక్రమాన్ని అర్హులకు అందించే లక్ష్యంతో ప్రతి ఒక్కరు పని చేసి గుడిసె రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరు కలిసి రావాలని కోరారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి,11వ వార్డు కౌన్సిలర్ దేపావత్ ప్రసాద్ నాయక్,ఎడవెల్లి రంజిత్,హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ధరావత్ వీరన్న నాయక్



**ప్రజాపక్షం/చివ్వెంల :** కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడిగా ధరావత్ వీరన్న నాయక్ మూడవసారి ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎంఎల్‌సి మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ధరావత్ వీరన్న నాయక్ మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి అర్హులైన వారికి లబ్ధిచేకూరేలా చూస్తానని తెలిపారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు నాయకులను, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతానన్నారు. తనపై నమ్మకం ఉంచి మరోమారు మండల పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు, రాష్ట్ర పౌరసరఫరాల, భారీ నీటిపారుదల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్‌హెచ్‌సి సెంటర్ విచారణ



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం ఎన్‌హెచ్‌సి సెంటర్ పోలేపల్లిలో ఆయా అందుగుల అంజమ్మ వేతనం అవకతవకల గురించి తన కుమారుడైన అందుగుల సైదులు ఏపిఎం జయప్రసాద్‌పై డిఆర్‌డిఏ పిడికి ఫిర్యాదు చేయడం జరిగింది. శుక్రవారం ఫిర్యాదులో భాగంగా డిపిఎం రామలింగయ్య విచారణ నిమిత్తం సరైన సమాధానం చెప్పకపోవడంతో సెంటర్లో అంజమ్మ తప్పా ఎవరూ పని చేయలేదని కానీ పని చేసినట్లుగా ఒకరి పేరు మీదు నాలుగు నెలల వేతనం రూ. 26 వేలు ఇచ్చినట్లు తప్పుడు లెక్కలులతో ఎల్లమ్మ పేరు మీదు 2001 నుండి 2026 వరకు ఎల్లమ్మ పని చేసిందని ఆమెకు రూ. 1,76,000 వేతనం ఇచ్చినట్లు ఉందని ఎల్లమ్మ వెలుగు కార్యాలయంలో అటెండర్‌గా పనిచేసిన ఎల్లమ్మకు ఎన్‌హెచ్‌సి సెంటర్‌లో వేతనం ఎలా ఇస్తారని జయప్రసాద్‌ను డిపిఎం నిలదీశారు. ఎల్లమ్మను వారి కుమారుడు శివను విచారించగా ఇప్పటి వరకు ఇక్క రూపాయి కూడా ఇవ్వలేదని తెలిపారు. ఎల్లమ్మ తాను ఎన్‌హెచ్‌సి సెంటర్లో పని చేయలేదని నాకు ఏపిఎం డబ్బులు ఎలా ఇస్తారని సమాధానం చెప్పడం జరిగింది. స్కూల్ కోసం కొన్న వ్యాన్ ఏ ఒక్క రోజు స్కూల్‌కు ఉపయోగించలేదని వ్యాన్ కొన్న సంగతి కూడా అధికారులకు ఇప్పటి వరకు తెలియదని డిపిఎం అన్నారు. విచారణ అనంతరం ఏపిఎం అన్ని విషయాలలో తప్పు చేశారని చెప్పడం జరిగింది. త్వరలో అన్ని విచారణ చేసి చర్యలు తీసుకుంటామాని తెలిపారు.

## ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను శుక్రవారం ఏడిఏ శ్రీలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఫర్టిలైజర్ దుకాణాలలో రికార్డులను, రసీదులను పరిశీలించారు. కొన్ని దుకాణాలలో రికార్డులలో రైతులు సంతకాలు లేకపోవడంతో ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం ఫర్టిలైజర్ దుకాణ యజమానులతో మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించాలని నాణ్యతలైని కల్తీ విత్తనాలను విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చంచారు. ఏవో లక్ష్మి, రాజు, నిరంజన్, ఆంజనేయులు, శంకర్ పాల్గొన్నారు.



## మొక్కలు నాటి సంరక్షించాలి

**ప్రజాపక్షం/గుండాల;** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని గుండాల మండలం బండకొత్తపల్లి సర్పంచ్ గద్వాల ఉపేందర్ గ్రామ ప్రజలకు సూచించారు. వన మహోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని ఉస్మాన్‌కుంట గ్రామంలోని శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా శుక్రవారం పిసిసి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రాంత ప్రజలపై ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండి సకాలంలో వర్షాలు కురిసి, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఆలయ నిర్మాణ సమయంలో గ్రామ ప్రజల కోరిక మేరకు ఆలయ ప్రాంగణంలో త్రాగునీటి కోసం బోరు వేయించడం జరిగిందని ఈసందర్భంగా గ్రామానికి సహాయ సహకారాలు అందిస్తున్న జాలే నరసింహారెడ్డిని గ్రామ ప్రజలు శాలువాలతో సన్మానించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి పార్వతి చందునాయక్, తిరుపతిరెడ్డి, సత్తిరెడ్డి, బీమా నాయక్, రమేష్, దసురు, శేఖర్, శ్రీను పాల్గొన్నారు.

## పిఆర్‌పిని వెంటనే ప్రకటించాలి



**ప్రజాపక్షం/వేములపల్లి :** పిఆర్‌పిని వెంటనే ప్రకటించి పెండింగ్ డీఏలను చెల్లించాలని టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం వేములపల్లిలో టీఎస్‌యుటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఓటీటీ కన్వీనర్ దాసరి ప్రభాకర్,మండల అధ్యక్షుడు బైరం బాలరాజు,ప్రధాన కార్యదర్శి ఎం.రమాదేవి,ఉపాధ్యక్షులు చిట్యాల జానయ్య,గాదరి యాదమ్మ, కోశాధికారి మాడుగుల సుమన్ పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/బీబీనగర్ :** పట్టణ కేంద్రంలో టీచర్స్ కాలనీలో శుక్రవారం కాలనీవాసుల సమక్షంలో పోచమ్మ గుడి నిర్మాణానికి ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మంగ అశోక్, సన్నిబోయిన ప్రసాద్ మాట్లాడుతూ రైల్వే ట్రాక్, జాతీయ రహదారి ప్రక్కనగల దేవాలయానికి వెళ్లడానికి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాలనీవాసుల కోరిక మేరకు టీచర్స్ కాలనీలో గల పార్క్ స్థలంలో అమ్మవారి ఆలయ నిర్మాణానికి ప్రజలందరికీ కోరిక మేరకే ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కాసుల సత్యనారాయణ గౌడ్, సోమ గోపాల్, ఆకుల సాయి, కట్ట వినోద్, బుర్రి సుదర్శన్, నెల్లుట్ల శ్రీశైలం, డాక్టర్ రవీందర్, తిరుపతి రెడ్డి, ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో కంది విత్తనాలు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడిపై స్వల్పకాలిక మరియు అధిక దిగుబడినిచ్చే రకాలైన కంది పిఆర్‌జి176 రకం విత్తనాలను గుండాల మండల వ్యవసాయ శాఖ కార్యాలయం(రైతు వేదిక)లో అందుబాటులో ఉన్నాయని, కంది విత్తనాలు అవసరమున్న రైతులు కంది విత్తనాలు సబ్సిడిపై 4 కేజీల బ్యాగ్‌ను రూ. 400లు చెల్లించి తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సూరజ్ తెలిపారు.



## అయోధ్యరెడ్డి పరామర్శ

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సేవాదల్ మండల అధ్యక్షుడు పాముల రాజు గౌడ్, పాముల కైలాసం గౌడ్, మాతృమూర్తి పాముల బాలమణి, దశదిన కర్మ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి హాజరై బాలమని చిత్రపటానికి పూల మాల వేసి నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోమొల్ల వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కోట జహంగీర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో బద్యనాయక్, సాధిక్, అనంతగిరి, హరికృష్ణ, రామకృష్ణ, సాయి, కేశ్య పాల్గొన్నారు.

## సాయిని బాబు మృతికి నివాళులర్పించిన బీర్ల



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిని బాబు అనారోగ్యతో మరణించడంతో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆయన పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి,మాజీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జె నగేష్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నోముల వెంకన్న,పోతగాని మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయికి దూరంగా ఉండాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు గంజాయి వినియోగం వల్ల చట్టపరమైన చిక్కులు,ఆరోగ్యపరమైన నష్టాలు,సామాజిక దుష్పరిణామాలు తప్పవు అని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫన్స్ కౌన్సిల్ భీమర్జున్ రెడ్డి హెచ్చరించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రతి విద్యార్థి చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరుడిగా ఎదగాలన్నారు.కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ భీమనపల్లి శ్రీకాంత్, వసతి గృహ వార్డెన్ రామకృష్ణ, సతీష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే బాలునాయక్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/దేవరకొండ;** పట్టణంలోని ఎంఎల్‌ఏ నివాసంలో శుక్రవారం దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్‌నేత ముఖ్య అతిధిగా హాజరై ఎంఎల్‌ఏ బాలునాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంఎల్‌ఏ బాలునాయక్‌తో పాటు వారి సతీమణి జ్యోతి ప్రసన్న, కుమారుడు దేవరన్‌లకు పుష్పగుచ్చాలతో, శాలువాలతో, గజమాలలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ బాలునాయక్ మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పున్న కైలాష్ నేత, నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పున్న కైలాష్‌నేత, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలందించిన కపుల్ డాక్టర్లకు ఘన సన్మానం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నీలగిరి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ఉత్సవాలు బండారు గార్డెన్స్‌లో అత్యద్భుతంగా జరిగాయి. ఉత్తమ సేవలందించిన కపుల్ డాక్టర్లను ఘనంగా సన్మానించారు.అనంతరం డాక్టర్లు, కుటుంబ సభ్యులు,చిన్నారులు పాటలు,గ్రూప్ డాన్సులతో అలరించారు.ఐఎంఏ నీలగిరి బ్రాంచ్ అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ రమేష్,డాక్టర్ విజయ్,డాక్టర్ జార్జి ప్రవీణ్ మాట్లాడుతూ అనునిత్యం పేషెంట్లతో ఉంటూ మానసిక ఒత్తిడి ఎదుర్కొంటున్నాం. డాక్టర్ బీసీ రాయ్ చూపిన బాటలో రాబోయే తరాలకు మార్గదర్శనం చేసేందుకు ఈ దినం ఉపయోగపడుతుంది అని అన్నారు.తెలంగాణ ఐఎంఏ మాజీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ డాక్టర్ బీసీ రాయ్ ప్రపంచ ప్రఖ్యాత పేదల డాక్టర్,సామాజికవేత్త. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా అనేక సంస్కరణలు తెచ్చారు. కపుల్ డాక్టర్లు డాక్టర్ పుల్లారావుఅనిత,డాక్టర్ ఉదయసింగ్‌సీమ,డాక్టర్ నరసింహారావుఇందిర,డాక్టర్ వసంతకుమారిప్రసాద్ రావు, డాక్టర్ శంకర్ ప్రసాద్‌కనకదుర్గలను సన్మానించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రాజేశ్వరి,డాక్టర్ అరుంధతి,డాక్టర్ లీలావతి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ సుబ్బారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సర్‌పై వదంతులు నమ్మొద్దు: ఆర్‌డిఒ అశోక్ రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియపై ప్రజల్లో అనవసర భయాలు, అపోహలు అవసరం లేదని నల్లగొండ ఆర్‌డిఓ వై. అశోక్ రెడ్డి స్పష్టం చేశారు.జమీయత్ ఉలేమాఏహింద్ ఆధ్వర్యంలో నల్లగొండలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సరైన వివరాలు,అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవు అని వివరించారు.ప్రతి అర్హుడైన ఓటరు తన ఓటు హక్కును పరిరక్షించుకునేలా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. సర్ ఫారం నింపడం,అవసరమైన పత్రాలపై సందేహాలు ఉంటే నేరుగా అధికారులను సంప్రదించాలి.వదంతులను నమ్మి భయపడొద్దు అని ఆర్‌డిఓ సూచించారు.కార్యక్రమానికి జమీయత్ ఉలేమాఏహింద్ జిల్లా అధ్యక్షులు మౌలానా అబ్దుల్ బషీర్ సహెబ్ అధ్యక్షత వహించారు.డిప్యూటీ మేయర్ మొహమ్మద్ అష్రఫ్ అలీ,మాజీ మాజీ జడ్‌పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ ఆజమ్ ఖాన్, తాహసీల్దార్ కొట్టపల్లి పర్శురాం,ఖాజీ ఇక్రముల్లా తదితరులు పాల్గొన్నారు.

## 6,7 తేదీల్లో టాప్రా జాతీయ కార్యవర్గ సమావేశాలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఈ నెల 6,7 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే పెన్షనర్ల జాతీయ కార్యవర్గ సమావేశాలకు అధిక సంఖ్యలో తరలిరావాలని టాప్రా నల్లగొండ జిల్లా అధ్యక్షులు నూకల జగదీశ్ చంద్ర పిలుపునిచ్చారు.శుక్రవారం యూటీఎఫ్ భవన్‌లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టాప్రా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫడరేషన్ జాతీయ కార్యవర్గ సమావేశాలు బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతాయి.7వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రభుత్వ పెన్షనర్ల బహిరంగ సభ ఉంటుంది అని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని, జూలై 2023 నుంచి 30 ఫిట్‌మెంట్‌తో రెండో పిఆర్‌సిని ప్రకటించాలని, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షనరీ బెనిఫిట్స్ తక్షణమే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, గౌరవాధ్యక్షులు అబ్దుల్ ఖాదర్,కోశాధికారి కుకుడాల గోవర్ధన్,ఉపాధ్యక్షులు చొల్లేటి యోగేంద్రనాథ్, నల్లగొండ డివిజన్ అధ్యక్షులు గుండాల బిక్షమయ్య, చిట్టిపోలు బిక్షమయ్య, రాపోలు వెంకటేశం, సూర్యనారాయణ పాల్గొన్నారు.



## వినియోగదారుల మన్ననలు పొందాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** వినియోగదారుల మన్ననలు పొందాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మమత రెస్టారెంట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీబాలాజీ గిఫ్ట్ ఆర్టికల్స్ షాప్‌ను వారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. శ్రీబాలాజీ గిఫ్ట్ ఆర్టికల్స్ షాప్ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, షాప్ నిర్వాహకులు సందీప్, సాయి పాల్గొన్నారు.

## లోపాలకు తావు లేకుండా చూడాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ జాబితాలో భాగంగా జరుగుతున్న ఎన్యుమరేటర్స్ ఫారాల పంపిణీ, సేకరణ కార్యక్రమాన్ని ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ అధికారి ఎం కృష్ణారెడ్డి శుక్రవారం పోచంపల్లి, జలాల్పురం సందర్శించి పరిశీలించారు. బిఎల్‌వోలు ఓటర్ నమోదు ప్రక్రియలో వివరాలు ఎలా సేకరిస్తున్నారు. ఎంతవరకు వచ్చింది అనే అంశాలను, ఎదురవుతున్న సమస్యలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అనుకున్న సమయంలోనే ఓటర్లకు ఎన్నిమరేషన్ ఫారాలను అందజేసి పూర్తి వివరాలతో స్వీకరించాలని దిశా నిర్దేశం చేశారు. తహసిల్దారు పి.శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దారు నాగేశ్వరరావు, ఆర్ఐ సుధాకర్ రావు, ఎలక్ట్రోల్ అబ్జర్వర్ ఎల్‌వోలు బిఎల్ ఏ లు ఉన్నారు.

## స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి



**ప్రజాపక్షం/హాలియా:** స్వచ్ఛ మున్సిపాలిటీగా హాలియాను తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మున్సిపల్ కౌన్సిలర్ కుందూరు వెంకట్ రెడ్డి,పర్యావరణ అధికారి రవికుమార్‌లు అన్నారు. శుక్రవారం అంగడి బజార్లో తడి చెత్త పొడి చెత్త ఏర్పాటు విధానంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్తను వేరు వేరు చేసి మున్సిపాలిటీ వాహనానికి అందించాలని సూచించారు.ఈ వ్యర్థాల వలన ఎన్నో ఉపయోగారమైన అంశాలు ఉన్నాయని వాటిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తమ సిబ్బంది నిత్యం కృషి చేస్తున్నారని చెప్పారు. అన్ని వార్డుల్లో వీటిపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని పర్యావరణ అధికారి రవికుమార్ వివరించారు.ఈకార్యక్రమంలో మూడో వార్డులోని ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత భరోసా



**ప్రజాపక్షం/మర్రిగూడ :** మండలంలోని దామెర భీమనపల్లిలో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పగుడోజు మల్లేష్ చారి కుటుంబానికి ఆ పార్టీ యువజన నాయకుడు వనమాల మహేష్ అండగా నిలిచారు.మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.